# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 04 జనవరి, 2025 | పేజీలు : 4


## సిఎం సహాయనిధి పేదలకు వరం

**ప్రజాపక్షం/దేవరకొండ:** ఆపదలో ఉన్న వారికి మెరుగైన వైద్యం కోసం పేద ప్రజలకు సిఎం సహాయనిధి ఆపన్న హస్తం వలే ఉపయోగపడుతుందని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాలకు సంబంధించిన 149 మంది బాధితులకు మంజూరైన రూ. 52,53,500 విలువ గల సిఎం సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు ఎంఎల్ఏ బాలునాయక్ అందజేశారు. అనంతరం నేరేడుగొమ్ము మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మీ , షాదిముబారక్ చెక్కులను పింపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ముక్కమల్ల వెంకటయ్యగౌడ్, మాజీ ఎంపిపిలు జాన్ యాదవ్, దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, బిక్కు, భవాని, మాజీ జెడ్పిటిసి బుజ్జి, బాలు, మండల పార్టీ అధ్యక్షులు వేమన్‌రెడ్డి, నాగభూషణం, కృష్ణయ్య, యుగేందర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు యూనుస్ పాల్గొన్నారు.

## బుద్ధవనం శిల్పాలు ఆకట్టుకున్నాయి

**ప్రజాపక్షం/నందికొండ** :ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని విదేశీ బౌద్ధ పరిశోధకులు ప్రొ. సారా కెన్డర్ లైన్, ప్రొ. జాఫ్రిషా, బౌ ద్ధ ప్రదర్శనశాలల నిపుణులైన న్యూజిలాండ్ కి చెందిన ప్రొఫెసర్ సారా ఆస్ట్రేలియాకు చెందిన ప్రొఫెసర్ జాఫ్రీషా అదేవిధంగా హాంకాంగ్ నుంచి వచ్చిన మరో ఇద్దరు బౌద్ధ పరిశోధకులు శుక్రవారం బుద్ధవనాన్ని సందర్శించారని పురావస్తు పరిశోధకులు బుద్ధవనం కన్సల్టెంట్ డా.ఈమని శివనాగిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వారికి బుద్ధవనంలోని మహాస్తూపం చుట్టూ ఉన్న శిలా శిల్పాల గురించి మహాస్థూపం లోపల బుద్ధుని పరమ పవిత్రమైన దాతు పేటికలు,బౌద్ధాలయం యొక్క విశిష్టత తెలియజేస్తూ బుద్ధవనములో ప్రధాన ఆకర్షణలైన బుద్ధ చరితవనం, జాతకవనం, ధ్యానవనం, 27 అడుగుల శ్రీలంక అవకన బుద్ధ ప్రతిమ, స్తూప వనాల గురించి వివరించారు. ఆ తరువాత విదేశీ పరిశోధకులు మాట్లాడుతూ బుద్ధవనంలోని బౌద్ధ శిల్పాలు తమనేంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో బుద్ధవనం అధికారులు దమ్మచారి శాసన, డా. రవి చంద్ర, డి. ఆర్. శ్యాసుందర్ రావు, సిబ్బంది విష్ణు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికరి అగ్గిరాములు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, జిహెచ్ఎం నర్సిరెడ్డి చేతుల మీదుగా పిఆర్‌టీయూ నూతన సంవత్సరం 2025ను ఆవిష్కరించారు. ముందుకు శ్రీజాతీ ఆణిముత్యం సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టీయూ టిఎస్ మండల అధ్యక్షులు జంపాల రాజు, ప్రధాన కార్యదర్శిబాలరాజు, మండల కార్యదర్శి రవి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి శ్రీను, గౌరవ ప్రాథమిక సభ్యులు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం విద్యావతి, నిజాం, వెంకన్న, సునీల్, కృష్ణ, వేణు, గిరి, సుచరిత, స్వప్నలత, ప్రియాంక, సావిత్రి, మౌనిక, మాజీ కాంప్లెక్స్ హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రూపొందించిన నూతన క్యాలెండర్‌ను రవీంద్రభారతిలో శుక్రవారం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. మెట్టు సాయి, బూర శ్రీనివాస్, అనంతుల సాయి, భరత్, రవి, మహేష్ పాల్గొన్నారు.

## వైద్య వృత్తి మహోన్నత సేవ

### రూ.70 లక్షల వ్యయంతో మర్రిగూడెంలో డయాలసిస్ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం /మర్రిగూడ:** డయాలసిస్ కేంద్రంలో సమీప గ్రామాల పేషెంట్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 70 లక్షల వ్యయంతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు కిడ్నీ పేషెంట్లు ఎక్కువవుతున్న నేపథ్యంలో ఈ డయాలసిస్ కేంద్రం కిడ్నీ పేషెంట్లకు ఎంతో మేలు చేస్తుందని మర్రిగూడ మండల సమీప గ్రామాల కిడ్నీ పేషెంట్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పేషంట్ల తాకిడిని బట్టి 24 గంటలు డయాలసిస్ కేంద్రం పనిచేయాలని, వైద్య సిబ్బంది షిఫ్టుల వారిగా పని చేయాలన్నారు. వైద్యం వృత్తి అనేది సేవలంటిదని వైద్య సిబ్బంది కమిట్మెంట్తో పని చేయాలని కోరారు.గ్రామాల వారీగా కిడ్నీ పేషంట్ల జాబితాను తీసుకొని రెగ్యులర్గా వాళ్లకు వైద్య సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ పుట్ట మధు, డి సి హెచ్ డాక్టర్ మాతృ, మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, ఆస్పత్రి సిబ్బంది స్థానిక మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి

**ప్రజాపక్షం /మునుగోడు:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం పది సంవత్సరాలు అలుపెరుగని పోరాటాలు చేసిన తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి శుక్రవారం ఉద్యమకారులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ ఉద్యమకారులు పానుగంటి విజయ్ గౌడ్, ఆనగంటి కృష్ణ, మేడి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/చండూరు :** నల్లగొండలోని డాన్‌బోస్కో కళాశాలలో శుక్రవారం జరిగిన ఇన్‌స్పైర్ మెనాక్ సైన్స్ ఫేర్ ప్రదర్శనలో చండూరుకు చెందిన మరియానికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. ప్రదర్శనను తిలకించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎంఎల్సి అలుగుబెల్లి నర్సింరెడ్డి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఇవో బిక్షపతి, మరియానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ బాశౌరిముత్తు , ప్రిన్సిపాల్ కల్పనా సిస్టర్ , పాఠశాల ఉపాధ్యాయుడు బోడ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలలో ప్రతిభ

**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండలం గోకారం గ్రామంలో శుక్రవారం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏల చంద్రశేఖర్ పాల్గొన్నారు. యోగాలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి యోగ చేయడం ద్వారా చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని అన్నారు.

## ట్రాన్స్‌కో డిఇకి చిరుసత్కారం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** టీజీయూఈఈయూసీఐ టీయూ యూనియన్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌కో దాడ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ వెంకటకృష్ణయ్యకు చిరుసత్కారం చేశారు. శుక్రవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటకృష్ణయ్య తన విధుల పట్ల ఎంతో నియమనిబద్ధతతో వ్యవహరిస్తూ, క్రింది స్థాయి ఉద్యోగులతో కలివిడిగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శి కోటగిరి వెంకటనారాయణ,యూనియన్ నాయకులు వేమూరి కిరణ్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్ డిపో సాధనకు దీక్ష

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** తిరుమలగిరి పట్టణంలో ఆర్‌టిసి బస్ డిపో సాధన కోసం రేపు(ఆదివారం) జరిగే దీక్షలో సబ్బండ వర్గాలు, కులాలు పాల్గొని జయప్రదం చేయాలని బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలో దీక్ష కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేస్తే ప్రజల ప్రయోజనాలతో పాటు ఆర్‌టిసి ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుల్ గఫార్, ఎస్‌కె పాషా, రమేష్, సోమయ్య, సుభాష్, యాదగిరి, లక్ష్మణ్, శ్రీను, భిక్షం, బుచ్చిబాబు, నాగరాజు, కొమరయ్య పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన సందీప్ రెడ్డి

**ప్రజాపక్షం/భువనగిరి** : నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర మాజి మంత్రి కేటిఆర్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ మాజి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి హైదరాబాద్‌లో శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా కేటిఆర్‌కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి మంత్రి జి.జగదీష్ రెడ్డి, మాజి ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, భిక్షమయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యూటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మునగాల:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం నిరంతరం టిఎస్‌యూటిఎఫ్ పోరాడుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బూర సైదయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో టిఎస్‌యూటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి పాండురంగచారి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విక్రమ్‌రెడ్డి, హుస్సేన్, ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధుడు చెన్న కృష్ణయ్యకు ఫెయిత్ బంజారా ఆశ్రమ ఛైర్మన్, ఫాస్టర్, సామాజిక వేత్త ధీరావత్ హన్యానాయక్ ఇంటి నిర్మాణానికి రూ.15వేల నగదు, రూ.5వేల పునాదిరాళ్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్యకు ఇద్దరు మనుమరాలు, ఒక మనుమడు ఉన్నారని, వారి జీవన స్థితిగతులు దుర్భలంగా ఉన్నాయని తెలిపి తనవంతు బాధ్యతగా సహాయం అందించడం జరిగిందన్నారు. పేదలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కృష్ణయ్య మనుమరాల విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలన్నారు.

## ధనుర్మాస వేడుకలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైల్వే కాలనీలోని శ్రీసాయిదత్త ఆశ్రమంలోని శ్రీఅష్టలక్ష్మి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన ధనుర్మాస వేడుకల్లో భాగంగా అమ్మవారిని గాజులతో అలంకరించారు. పట్టణ పరిసర ప్రాంతాల నుంచి మహిళలు తరలివచ్చి అమ్మవారికి గాజులతో అలంకరణ చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, శ్రీనివాస్‌బాబు, పద్మ, భవాని, కల్యాణి పాల్గొన్నారు.

## చెక్కు అందజేత

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు నిరుపేదలకు గొప్ప వరమని సింగిల్ విండో చైర్మన్ కొప్పల నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అడ్డగూడూరు మండలంలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన ఒర్సు వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు మంజూరైన రూ.60 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును మృతుడి కుటుంబానికి అందజేశారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు అంబటి భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చెన్నయ్య పాల్గొన్నారు.

## బెల్లం టీతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

**ప్రజాపక్షం/ రామన్నపేట:** బెల్లం టీ తాగడం వల్ల రోగ నిరోధక శక్తితోపాటు శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. మండల కేంద్రంలో లక్ష్మారెడ్డి ఏర్పాటు చేసిన బెల్లం టీస్టాల్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. బెల్లం టీ వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు పెరుగుతుందన్నారు. సాధారణ టీతో పోలిస్తే బెల్లం టీ వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. బెల్లం టీ వల్ల గ్యాస్, ఉబ్బరం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పున్నా వెంకటేష్, ఆకవరపు మధుబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టె సంతోష్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు ఎండి.జమీరొద్దిన్, గుత్తానర్సిరెడ్డి, మాదూరు జ్యోతి, బత్తుల కృష్ణ, వనం చంద్రశేఖర్, కక్కిరేణి విజయ్, గంపల రామచంద్రారెడ్డి, రామిని రమేష్, నల్ల వెంకట్‌రెడ్డి, కోట సుధాకర్, ఎండి.అక్రమ్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, బత్తుల నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం /మోటకొండూర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్‌మెషన్ (ఎస్ ఎస్ టి) ఎన్జీవో ఆధ్వర్యంలో బ్యాంకులపై సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎస్‌టి కౌన్సిలర్ మల్లయ్య మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్న ప్రతి ఖాతాదారుడు పీఎం జె జె బి వై,పీఎం ఎస్ బి వై,సుకన్య సమృద్ధి యోజన,అటల్ పెన్షన్ యోజన లాంటి బ్యాంకుల ద్వారా లబ్ధి పొందాలని అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్ గురించి వ్యక్తిగత వివరాలను ఓటీపీలను ఎవరికి తెలియపరచరాదని అన్నారు.అనంతరం కెనరా బ్యాంకు మేనేజర్ సి.శాంతరాజు మాట్లాడుతూ ఆన్లైన్ మెసేజ్ లు వస్తుంటాయని అధిక వడ్డీకి ఆశపడితే సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉంటుందన్నారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి వివరాలు తెలియ పరచాలని బ్యాంకుల ద్వారా కూడా ఎఫ్ఐ చేస్తే అధిక వడ్డీ చిన్న వ్యాపారస్తులకు ముద్ర లోన్లు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, ఎస్ ఎస్ టి కౌన్సిలర్ నోముల ప్రవీణ్,కారోబార్ కవిత పాల్గొన్నారు.

## జ్ఞానసరస్వతి ఆలయంలో కుంకుమార్చన

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ధనుర్మాస ఉత్సవాలల్లో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసిన శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయంలో శుక్రవారం లక్ష కుంకుమార్చన పూజ వైభవంగా జరిగింది. నారగోని నీరజ శంకర్ దంపతుల ఇంటి నుండి లక్ష కుంకుమను దేవాలయానికి ఊరేగింపుగా తీసుకురావడం జరిగింది. శ్రీకృష్ణ గోదా ఉత్సవ మూర్తులకు అర్చకులు పంచామృతములచే అభిషేకం చేశారు. పట్టువస్త్రాలతో,పూలు,తులసిమాలలతో స్వామివారిని అలంకరించారు. జ్ఞాన సరస్వతి అమ్మవారి మూలవరులకు పూలమాలలతో అలంకరించారు. మహిళలు లక్షకుంకుమను అమ్మవారికి అలంకరించారు. శ్రీరంఘనాథ సహస్రనామార్చనను మహిళలు శ్రావ్యంగా పఠించారు. అమ్మవారికి గాజులతో,పండ్లతో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. టి.టి.డి ఆళ్వార్ దివ్య ప్రబంధం ప్రాజెక్ట్ వారి సౌజన్యంతో శ్రీమాన్ ముదుంబ దామోదరా చార్యులు పాశురంపై ప్రవచనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి,అర్చకులు అభిలాచార్యులు,పురుషోత్తమశర్మ,మహిలలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలాధారణతో ఆధ్యాత్మికత

**ప్రజాపక్షం/మోతె:** అయ్యప్పస్వామి మాలాధారణతో ఆధ్యాత్మికత పెంపొందుతుందని ఎర్రవరం బాల ఉగ్ర నరసింహస్వామి ప్రధాన అర్చకులు నరసింహమూర్తి శర్మ అన్నారు. శుక్రవారం మండలంలోని సర్వారం గ్రామంలో ఉపేందర్ గురుస్వామి నివాసంలో ఏర్పాటు చేసిన శ్రీ హరిహరసుతుడు అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి పారవశ్యంతో అకుంఠిత దీక్షతో స్వాములు 41రోజుల పాటు దీక్షను నిర్వహిస్తారని తెలిపారు. దీక్ష చేపట్టడంతో ఆధ్యాత్మీకతతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. వందలాదిగా తరలి వచ్చిన అయ్యప్పస్వాముల భజన పాటలతో ఆప్రాంతమంత ఆధ్యాత్మీకతను సంతరించుకుంది. అనంతరం భక్తులు, స్వాములకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల మధు యాదవ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మన్సూర్, ముక్కినేని పురుషోత్తం రావు, మేకల శ్రీనివాస్, అప్పారావు, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

## బేస్‌బాల్‌లో గ్రీన్‌గ్రోవ్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

**ప్రజాపక్షం/చిట్యాల:** 9వ సబ్ జూనియర్ యూత్ నేషనల్ సాఫ్ట్ బేస్ బాల్ పోటీలలో నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ క్రీడా ప్రతిభను కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. గత డిసెంబర్ 24, 25, 26 తేదీలలో తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాలలో జరిగిన జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ క్రీడలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన కట్ట అభిల్ నందన్, వెలిమినేటి రామ్ చరణ్, జనగాం ప్రణీత్, షేక్ సోను సోహెల్, షేక్ అయేషా, కొడదల హనుమదీశ్వరిలు జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శుక్రవారం రోజున స్థానిక సిఐ నాగరాజు, ఎస్ఐ ధర్మలు విధ్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, పిఈటి గంగాపురం రాము తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హైదరాబాద్లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన బీసీ మహాసభకు మండలం నుండి బీసీ సంఘాల నాయకులు, ప్రజలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, నాయకులు సూరపల్లి వెంకటేశం, ఎడ్ల సత్తయ్య, చిలువేరు శంకర్, చిలువేర ముత్యాలు, సిఖిలమెట్ల ప్రభాకర్, ఏదుల తిరుమలేష్, రామకృష్ణ, చిలువేరు శ్రీశైలం, సత్తయ్య పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ విద్యార్థులు ఎంపిక

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాష ఉపాధ్యాయుల సంఘం తెలంగాణ సారథ్యంలో కోదాడ మండల స్థాయి ఆంగ్ల ఒలంపియాడ్ ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి సలీంషరిఫ్ అన్నారు. శుక్రవారం విద్యార్థులకు మండల స్థాయి ఆంగ్లభాష ఉపన్యాస పోటీలను ఆయన ప్రారంభించారు. ఆంగ్లభాష ఉపన్యాసపోటీల ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయని అన్నారు. ఆంగ్లభాష టాలెంట్ టెస్టులో కె.పూజ (ప్రథమ) జడ్పిహెచ్ఎస్ బాలికలు కోదాడ, ఎం.రాహిత్య (ద్వితీయ) జడ్పిహెచ్ఎస్ బాలికలు కోదాడ, లక్ష్మి ప్రసన్న(తృతీయ) జడ్పిహెచ్ఎస్ తొగర్రాయి, ఆంగ్లభాష ఉపన్యాస పోటీలలో బి.హరి (ప్రథమ), బి.ప్రేమ్‌కుమార్ (ద్వితీయ) జడ్పిహెచ్ఎస్ బాలుర కోదాడ, జడ్పిహెచ్ఎస్ బాలుర కోదాడ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్కేండేయ, ఆంగ్లభాష ఉపాధ్యాయ సంఘం జిల్లా మహిళ సెక్రటరీ ఎస్‌కె పైనాష్, కోదాడ మండల కన్వీనర్ కె.రామకృష్ణ, ఉపాధ్యాయులు మీనాక్షి, జ్యోతి, కన్నంసాహెబ్, రాము, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే నేటి తరానికి ఆదర్శం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే గొప్ప మహానీయురాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బీసీ సంఘం నాయకులు కొత్తూరి రవికుమార్, క్రాంతిల ఆధ్వర్యంలో స్థానిక ప్రజాభవన్‌లోని గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. నాగన్న గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. గురుకుల పాఠశాలకు చెందిన అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లి ఖార్జున్‌రావు,విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బషీర్, నాయకులు కాంపాటి శ్రీను, బజాన్, గంధం రంగయ్య, గందం పాండు, ఫాస్టర్ యేసయ్య, నెమ్మాది దేవమణి, పాలడుగు సంజీవ్, కుడుముల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ కెఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో...**

చదువుల తల్లి, మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ వి.శ్రీలత, నిర్మలకుమారి, వెంకటేశ్వరరెడ్డి, అధ్యపకులు నాగిరెడ్డి, సైదిరెడ్డి, సత్యావాణి, జిఎల్ఎన్‌రెడ్డి పాల్గొన్నారు.

**కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో...**

నేటి బాలికలు సావిత్రిబాయి పూలే జీవితాన్నిఆదర్శంగా తీసుకొని భవిష్యత్‌లో మంచి స్థాయికి ఎదగాలని మండల విద్యాధికారి సలీంషరిఫ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో త్రీరత్నశిఖరం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మార్కేండేయ, ఉపాధ్యాయులు మీనాక్షి, పద్మావతి, రాణి, హేమలత, కళ్యాణి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** మహిళల విముక్తికి ఎనలేని సేవ చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని ప్రాథ

మిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నెమ్మాది ఉపేందర్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, బాలికల విద్య, మహిళల విముక్తికి తాను చేసిన సేవకులు కొనియాడాన్నారు. ఈ కార్యక్రమంలో అరగాని సరిత, అంగన్‌వాడీ టీచర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

**మునగాల మోడల్ స్కూల్‌లో...** నేడు భారత సమాజంలో స్త్రీల జీవితాలతో వెలుగు నింపిన మహావ్యక్తి సావిత్రిబాయి పూలే అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బూర సైదయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట:** మహిళల విద్యాభివృద్ధి, బడుగు బలహీన వర్గాల అభ్యునతికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చల్లమల్ల నర్సింహ్మలు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహాత్మజ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తల్లమల్ల హస్సేన్, అప్పం శ్రీనివాస్ రావు, వెంకట్ యాదవ్, నారాయణ గౌడ్, నిద్ర సంపత్ నాయుడు, దూలం నగేష్, వెంకన్న యాదవ్, దశరథ, సుదర్శన్ పాల్గొన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కళాశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాల్తు సైదారావు, అచ్యుతశర్మ, వేణు, నాయకులు పరాల సాయి, భాస్కర్, సునీల్, మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ పెరుమాళ్ళ యాదయ్య మాట్లాడుతూ మహిళా లోకానికి తొలి బడిని స్థాపించిన విద్యను అందించి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అని చెప్పారు. డిఎస్ ప్రసాద్, వాసు, గురువయ్య, సైదులు, నిరంజన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ అధికారి చీకూరి కృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

**జిల్లా గ్రంథాలయంలో:** మహిళల అభ్యునతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసిస్టెంట్ లైబ్రేరియన్ శ్యాంసుందర్ రెడ్డి, లైబ్రేరియన్ సృజన, గ్రంథాలయ సిబ్బంది శ్రీను, లక్ష్మమ్మ, శివాని, పాఠకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పూలే అధ్యయన వేదిక, బిసి సంక్షేమ సంఘం, దళిత బహుజన, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరాల వీరేష్, ధరావత్ జుమ్మిలాల్ నాయక్, సుంకరి జనార్ధ్, మల్లయ్య, సోమయ్య, శ్రీను, భాస్కర్ నాయక్, లింగయ్య, శ్రీనివాసులు, అబ్బాస్, యాదగిరి, సుధాకర్, కిష్టు నాయక్, రాములు నాయక్, సాలయ్య పాల్గొన్నారు. మండలంలోని తొండ గ్రామంలో అభ్యుదయ కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**నూతనకల్:** స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తిగల గిరిధర్ రెడ్డి, నాయకులు దరిపెల్లి వీరన్న, పసుల అశోక్ యాదవ్, కిరణ్, అశోక్ రెడ్డి, వాసుదేవరెడ్డి, చంద్రారెడ్డి, బద్రీ, నాగరాజు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట:** మహిళ విద్య కోసం సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని త్యాగం చేశారని మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొబ్బ బాగ్యారెడ్డి, జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి నాగురాం నామోజీ, నాయకులు కడియం రామచంద్రయ్య, చల్లా శ్రీలత రెడ్డి, కర్నాటి కిషన్, నారాయణ, నరేష్, సలిగంటి వీరేంద్ర, సాయిబాబా పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మహిళలకు చదువు నేర్పిన మొదటి గురువు సావిత్రిబాయిపూలే 194వ జయంతి వేడుకల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సావిత్రిబాయిపూలే చిత్రపటానికి మహిళలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**జప్తివీరప్పగూడెంలో...** సావిత్రిబాయిపూలే జయంతిని మండలంలోని జప్తివీరప్పగూడెం జడ్పీహైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి.శిరీష సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. శిరీష, మాధవి, చంద్రకళ, గుడిపాటి కోటయ్య, దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, జల్‌రాం, చంద్రకళ, సీతారాములు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**చిల్లాపురంలో..** సావిత్రిబాయిపూలే 194వ జయంతి వేడుకలను మండలంలోని చిల్లాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ మౌనిక, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రాజు, అంబటి శ్రీనివాస్, అంగన్‌వాడి టీచర్ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** స్త్రీ సమాజానికి నిరంతరం కృషి చేసిన దేశానికి తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం సావిత్రి బాయి పూలే 194 వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల ఇంచార్జి పూజారి సైదులు, బుర్రఅనిల్ కుమార్, గూడెపు పాండు, నాగులపల్లి బీరప్పపాల్గొన్నారు.

**తతతత** వలిగొండ మండల కేంద్రంలోని గ్రంథాలయంలో శుక్రవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ దానయ్య, కొండూరు సాయి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమల్ల యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు కందుల అంజయ్య పాల్గొన్నారు.

# స్త్రీజాతి ఆణిముత్యం సావిత్రి బాయి ఫూలే

**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఆధునీక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతిని స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు డాక్టర్ రాహత్ ఖానం మాట్లాడుతూ 180 సంవత్సరాల క్రితమే మహిళల కోసం ఎంతో పాటుబడిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు. స్త్రీ వంటింటికి పరిమితం కాకుండా చదువుకోని చైతన్యవంతులై అబివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరాన్ని సావిత్రిబాయిపూలే అప్పుడే గుర్తించారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.రత్నమంజుల, లక్ష్మి నీలిమా, జేసీ.బాబు, సునీత, తండు కృష్ణ, కౌండిన్య, సీహెచ్.వెంకట్‌రెడ్డి, అనిత, బ్రహ్మం, రవీందర్, శ్రీను, శ్రీనివాస్, నరేష్, అమరేందర్, ప్రశాంత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**నీర్నెముల గ్రామంలో..** సావిత్రిబాయిపూలే జయంతిని నీర్నెముల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే గొప్ప సంఘసంస్కర్త, భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయుని, రచయిత అని స్త్రీల అభ్యుదయం కోసం కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎం.లక్ష్మి , మాజీ ఎంపీపీ నాగటి ఉపేందర్, సామాజిక కార్యకర్త నోముల యాదగిరి, పెరుమాండ్ల నవీన్‌కుమార్, నాగటి రవి, సుర్వి రమేష్‌గౌడ్, సుర్వి సురేష్ గౌడ్, నోముల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా భువనగిరి మండ లంలోని బస్వాపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషాల అశోక్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో చదువు ఎంతో ముఖ్యమైనది అని ఆమె భావించడం వల్లనే ఇవాళ అనేకమంది విద్యలో రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రాజశేఖర్, మల్లేశం, రమేష్, గిరి, ప్రసాద్, అప్పయ్య, విద్యార్థిని విద్యార్థులు మధ్యాహ్న భోజన వర్కర్స్ రామాంజ, రేణుక, రజిత తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ , బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్, మహిళా సంఘం అధ్యక్షులు సత్తెమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,మాజీ ఎంపీటీసీ బచ్చగోని గాలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉప్పల లింగస్వామి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కరంతోతు శ్రీను ,బీజేపీ నాయకులు సూరెపల్లి శివాజి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి

ఏపూర్ సతీష్, సీపీఐ మండల కార్యదర్శ దుబ్బాక భాస్కర్, సిపిఐ పట్టణ కార్యదర్శి చిలువేరు అంజయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో వివిధ పాఠశాలల్లో సంఘ సంస్కర్త సావిత్రిభాయి ఫూలే జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘణంగా నిర్వహించారు. ఈ రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఆయా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సహా ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించి అభినందనలు తెలియజేశారు. మున్సిపాలిటి కేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్‌లో పాఠశాల సిబ్బంది ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే మండలంలోని ఏపూర్ జడ్‌పిహెచ్ ఎస్, ఎంపిపిఎస్, గుండ్రాంపల్లి, నివాళులు అర్పించిన వారిలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జి మాధవి, సిహెచ్ శ్రీనివాస్, పద్మజ, ఇందిర, కవిత, ప్రసన్న, శైలజ, మంజుల, ఎం సౌమ్య, జి అంజయ్య, వి జ్యోతి, వై సరిత, వి కృష్ణ, నమశ్శివాయ, పి హంసమ్మ, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, కసిరెడ్డి లీలావతి, ఉప్పల చందన తదితరులున్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** స్త్రీ జాతీ ఆణిముత్యం సావిత్రి బాయి పూలే అని మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని మన కార్యాలయం మనందరి కార్యాలయంలో మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, బిసి బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపల్ మల్లీశ్వరిలు సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు గంధం సురేష్, మంగ్యనాయక్, జితేందర్, అనిల్‌కుమార్, అనిత, అసిస్టెంట్ ప్రిన్సిపల్ శోభారాణి, పిఈటి పాల సంధ్యాభవాని, డిప్యూటి వార్డెన్ కవిత, ఉపాధ్యాయులు అమూల్య, రాధ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి :** సావిత్రి బాయిపూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 03వ తేదిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం పట్ల యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పలు లక్ష్మి తిరుపతి నాయక్ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. సావిత్రి బాయి జయంతిని పురస్కరించుకొని డిండి మండల పరిషత్ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సినియర్ అసిస్టెంట్ శివానందం, సిసి లక్ష్మయ్య, సిబ్బంది అజయ్, శివాజీ, సురేష్, పీటర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాతృమూర్తి సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఏకుల రాజారావు, కంబాలపల్లి వెంకటయ్యలు మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిసి సంఘం నాయకులు చొల్లేటి భాస్కరాచారి, నాయకులు మాతంగి శ్రీను, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కాశయ్య, రామస్వామి, చంద్రమౌళి, ప్రభు, ఆంజనేయులు, సురేష్, విజయ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని హైస్కూల్, అంబాల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్త్రీ జాతీ ఆణిముత్యం, భారతదేశ స్త్రీకి విద్యను అందుబాటులోకి తీసుకువచ్చిన వీర నారి సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మహిళా ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు లింగయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ఈకార్యక్రమం ఉపాధ్యాయులు నవ్య, భాగ్యలక్ష్మి , వసుమతి, శివకుమార్, పంచాయతీ కార్యదర్శి సైదులు, ఆశాలు మహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలం కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హై స్కూల్‌లో శుక్రవారం సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మహిళ ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండల కేంద్రంలో లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూఖ్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ తరతరాల చీకటిని తరిమి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రఘు, చంద్రాస్, శ్రీను నాయక్, జైపాల్, భాస్కర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూరు :** రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి ఫూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో ఆమె చిత్రపటానికి మోటకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగయ్య మాట్లాడుతూ మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి విద్యాభివృద్ధికి కృషి చేసిన ఏకైక మహిళ సావిత్రి భాయి ఫూలే అన్నారు. ఈ కార్యక్రమంలో భూమండ్ల అశోక్, సంగు శేఖర్ రెడ్డి, బుగ్గ మహేష్, జూకంటి మధు, కాంబోజు నాగరాజు, వట్టిపల్లి మధు, కొల్లూరి రంజిత్, గవ్వల సిద్ధులు, బాల్ద మధు, ఆలేటి ఉమేష్, భూమండ ప్రశాంత్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం /మునుగోడు:** కబంధ హస్తాల నుంచి స్త్రీ జాతికి విముక్తి కల్పించిన మహాసంకల్ప సావిత్రిబాయి పూలే అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే 94 జయంతి సందర్భంగా మునుగోడు మండల కేందర్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవాలకు ఆయన హాజరై సావిత్రి భాయ్ పులి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బూడిద లింగయ్య యాదవ్, పానగంటి విజయ్ గౌడ్, బూడిద మల్లికార్జున, ఈదుల కంటి కైలాస్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నందికొండ:**నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3 సందర్భంగా ఆరోజు మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయడంతో పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ పాఠశాల మహిళా ఉపాధ్యాయులతో కలిసి శుక్రవారం సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కళాశాల మహిళా అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** సావిత్రిబాయి పూలే పూలే జయంతి వేడుకలకు ఎంపిడిఓ రాంరెడ్డి, చండూరు డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గణశ్యామ్, గొల్కొండ డిగ్రి కళాశాల అధ్యాపకులు శ్రీ బాల శ్రీనివాస్, నల్లగొండ ప్రతీక్‌రెడ్డి జూనియర్ కళాశాల అధ్యాపకులు కురుపాటి శివకోటి హాజరై మాట్లాడుతూ భారతదేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. గ్రంథాలయంలో సావితిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో రామలింగారెడ్డి, కురుపాటి యాదయ్య, కురుపాటి సుదర్శన్, శ్రీనివాస్‌రెడ్డి, రామలింగం, కురుపాటి యాదయ్య, బత్తుల వినోద్ , బోయపల్లి రాజు, రామలింగయ్య, రోజా, స్వాతి, రపమేష్, చందన, హేమలత, చంటి, సత్యనారాయణ చారి. శివకోటి పాల్గొన్నారు.